
అనూ !
నను ప్రేమించానను
స్వాతి వెంకటేశ్వరరావు

అపురూపంగా ప్రేమించుకుంటున్న ఆ ఇద్దరిని చూసి అతను విడదీయాలనుకున్నాడు. అన్ని ప్రేమ కథల్లా డైరెక్ట్‌గా చెప్పదలచుకోలేదు.

అబేధ్యమైన వ్యూహాన్ని రచించాడు. ఒకటి కాదు రెండు కాదు అనేక మర్డర్ కేసుల్లో ఇరికించాడు. ప్రభుత్వం చేత షూట్‌ఎట్‌సైట్ ఆర్డర్స్ కూడా తెప్పించాడు. మొత్తం ప్రపంచం చేతే అతనిని దోషి అని చెప్పించాడు.

ప్రేయసి ఇచ్చిన మనోధైర్యంతో ప్రేమ గెలుపు కోసం అతను ఒక యుద్ధమే చేశాడు.

మరో జన్మే ఎత్తాడు. ఈ విషాద వియోగ సాహసాల ప్రేమానుభూతి సమ్మేళనమే...

## అనూ! నను ప్రేమించానను

**ఇది మైథిలీ వెంకటేశ్వరరావు రచన**

# అనూ! నను ప్రేమించానను

మైథిలీ వెంకటేశ్వరరావు

అనూ! నను ప్రేమించావనను

By

మైథిలీ వెంకటేశ్వరరావు

ధర: రూ. 90/-

ముద్రణ :

ఏప్రిల్ 2008

**G. VENKATESWARA RAO**

**D.No : 28-23-21, Arundelpet,**
**Kaza Venkateswararao Street,**
**VIJAYAWADA - 520 002.**

ఈ పుస్తకం కోసం ఎన్నో జాగ్రత్తలు తీసుకోవటం జరిగింది. అయినా పొరపాట్లు దొర్లి ఉండవచ్చును. మాకు తెలిపిన మలిముద్రణలో సవరించగలము.

# మైథిలీ వెంకటేశ్వరరావు రచనలు

చిత్రాంగి
స్... స్... స్నేక్
వయ్‌లెన్స్
రాజధాని ఎక్స్‌ప్రెస్
ఇంద్రజ
డ్రాక్యుల
బీస్ 2008
మధు విలాస్
అరణ్య ఘోష
అనూ! నను ప్రేమించానను
సైంటిస్ట్ సావిత్రి
బిగ్ బాస్
భార్య–ప్రియుడు
బలి
అంతఃపుర కన్య

# అనూ! నను ప్రేమించాననను

**ప్రేమంటే......?**

**సౌందర్య ఆరాధన....పదహారేళ్ళ వయసులో కలిగే వికారం....**

అనిర్వచనీయమైన అనుభూతికి అర్థం తెలియాలంటే జీవితంలో ఒక్కసారన్నా ప్రేమించాలి.

అసలు ప్రేమంటే విషాదం, బాధ......అదో గొప్ప టెన్షన్..... సముద్ర కెరటాల్లో సప్తస్వరాలు వినటమే ప్రేమంటే. ఇంకా చెప్పాలంటే... మనలో నిద్రాణమైన శక్తికి పరీక్ష.....

ప్రేమ అయినా గీమ అయినా పరుపు మీదకి చేరటానికేగా, దాని కోసం పెట్టుకున్న అందమైన పేరు!....హృదయమనే విత్తనం నుంచి పుట్టిన వృక్షము.... రెండు హృదయాల కలయిక, మన చుట్టూ ఉన్న ప్రపంచమంతా సుందరంగా కనబడటం ఒకరి కోసం ఒకరు తపించిపోవటమే ప్రేమ! ప్రేమంటే.....లైలా మజ్ను.....దేవదాసు పార్వతి....రోమియో.... జూలియట్.....!!

ప్రేమ ప్రధాన వస్తువుగా నవల వ్రాద్దామని మీ అభిప్రాయం ఏమిటని(?) నాకు తెలిసిన వాళ్ళని అడిగాను. తలోరకంగా వారి అభిప్రాయాన్ని చెప్పారు.

ఏ భావాన్ని బేస్‌గా తీసుకుని ఏం వ్రాయాలో అర్థం కాలేదు. లైన్? చాలా రోజులుగా ఆలోచించాను. చివరికి నా ప్రాబ్లమ్ నా మిసెస్‌కి చెప్పాను.

ఒక్క పాయింట్ తీసుకుని నవల వ్రాయటం కంటే, ఎవరెవరో చెప్పారంటున్నారు కదా వారి భావాలు అన్ని మిక్స్ అయ్యేటట్లు అందరి భావాలు అక్కడక్కడ ప్రస్ఫుటంగా కనిపించేటట్లు నవల అల్లితే సరిపోతుందిగా అంది.

నాకు నచ్చింది...అందుకే సౌందర్య ఆరాధకుడిగా మనోహర్‌ని తీసుకున్నాను. పదహారేళ్ళ వయసులో కలిగే వికారానికి ఫ్లాష్‌బ్యాక్ క్యారెక్టర్‌ని సృష్టించాను. అనిర్వచనీయమైన అనుభూతికి అర్థం, ఉత్సాహం, ప్రోత్సాహంగా "అనూ"ని అనుకున్నాను. ప్రేమించిన వారిద్దరిని విడదీయటం ద్వారా విషాదపు స్థాయిని చెప్పాలనుకున్నాను.

ఒకరి కోసం ఒకరు ప్రపంచమంతా ఎదిరించి నిలబడ్డ ఆ జంటని బేస్‌గా చేసుకుంటూ ప్రేమలో శక్తిని, నమ్మకపు పునాదిని చెప్పాలనుకున్నాను. ఇలా వారందరి అభిప్రాయాలకి రూపు కల్పించి పాత్రలుగా మార్చి మీ ముందు ఉంచుతున్నాను.

ఈ నవల రచయితగా చివరి "ప్రేమ" మీద నా అభిప్రాయం....

దాని సమాధానం నవల్లో చదవండి.....

# నవల ప్రారంభం

ఆకాశం నుంచి చీకటి వర్షం ధారగా పడుతోంది. పగలే జన సంచారం కనిపించని ఆ వీధిలో ఇప్పుడు అలికిడి కూడా లేదు.

వీధి నలువైపులా ఉన్న భవనాల్లో లైట్లు వెలుగుతున్నాయి.

ఆ వెలుతురు కూడా తనమీద పడకుండా రోడ్డు వారగా నడుస్తున్నాడు ఓ యువకుడు.

వాతావరణానికి తగ్గట్టు నల్లటి దుస్తులు వేసుకున్నాడు. ఇరవై ఐదు లోపే ఉంటాయి. బలమైన, ఆరోగ్యమైన శరీరం....రెండు చేతులు ప్యాంట్ జేబులో పెట్టుకుని పదడుగులు వేసి ఆగాడు.

ఇప్పుడతని తీక్షణమైన కళ్ళు దగ్గరిగా ఉన్న భవంతిపై ఉన్నాయి.

ఎనిమిదెకరాల స్థలంలో అత్యంత ఆధునికంగా కట్టబడి ఉంది. ఆ భవనం చుట్టూ కోట గుమ్మంలాంటి ప్రహరీ...ఆ ప్రహరీ మధ్యలో పదడుగులు ఇనుపగేటు...మూసి ఉన్న ఆ గేటుకి ఇరువైపులా సాయుధులైన గార్డ్స్....

అతనోక్షణం ఆలోచించాడు. గార్డ్స్‌వంక చూశాడు. ఆకాశంలో చుక్కల్లా మగతగా నిద్రపోతున్నారు.

గేటుకవతల నుంచి డాగ్స్ అరుపులు అప్పుడప్పుడు వినపడుతున్నాయి. ఆ అరుపులు వినపడుతున్నప్పుడల్లా గార్డ్స్ ఉలిక్కిపడి మళ్ళీ మామూలుగా కునికిపాట్లు పడుతున్నారు.

స్టోన్‌వాష్ ప్యాంట్ నుంచి చేతులు తీశాడు. నెమ్మదిగా అడుగులు వేశాడు గేటుదాటాడు.

నలువైపులా చూశాడు.

ఎవరూ ఏ దిక్కు నుంచి తనని గమనించటం లేదని నిర్ధారించుకుని...ప్యాంట్‌ని పైకి మడుచుకున్నాడు. ప్రహరీని సమీపించాడు.

"తనకంటే అయిదడుగుల ఎత్తు" తనలో తాను అనుకున్నాడు. సరిగ్గా అప్పుడయింది శబ్దం.....శబ్దం కాదు అలికిడి...

ఉలిక్కిపడి ప్రహరీకి ఆనుకున్నాడు. కాపలాగార్డ్స్‌కి నిద్రసరిపోయిందేమో లేచి అటూ ఇటూ గేటుముందు తిరుగుతున్నారు.

తాను వారికి కనపడే అవకాశం తక్కువ. గట్టిగా ఊపిరి పీల్చుకుని ఒక్క ఎగురు ఎగిరాడు.

ప్రహరి అందలేదు – దబ్బున కిందపడ్డాడు.

ఆ నిశ్శబ్ద నిశీధిలో ఆ శబ్దం మారుమ్రోగింది. అయితే గార్డ్స్‌కి వినపడలేదు. అదృష్టవశాత్తు అదే సమయానికి అటో వాహనం వచ్చింది......పెట్రోలింగ్ వ్యాన్...గార్డ్స్‌ని దగ్గరికి రమ్మన్నట్టు హారన్ మ్రోగించారు. ఆ శబ్దంలో కలిసిపోయింది అతను కిందపడిన అలికిడి.

అతను లేవకుండా వ్యాన్ వంకే చూస్తున్నాడు. ఆ చీకటిలో కూడా వ్యాన్ మీద 'పోలీస్' అన్న అక్షరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఊపిరి బిగపట్టి అటే చూస్తుండిపోయాడు.

వ్యాన్‌లో ఉన్న అధికారి గేటు ముందున్న గార్డ్స్‌తో ఏదో మాట్లాడుతున్నాడు. ఆ గార్డ్ తల పంకిస్తున్నాడు. కొద్దిసేపు ఏదో చెప్పి డ్రైవర్‌ని పోనిమ్మని సైగచేశాడు.

వ్యాన్ ముందుకు వెళ్ళిపోయింది. గార్డ్ మళ్ళీ తన ప్లేస్‌లోకి వెళ్ళాడు. ఓ రెండు నిమిషాల తరువాత అతను లేచాడు. బట్టలకంటిన దుమ్ముని నెమ్మదిగా దులుపుకుని ప్రహరీ వంక చూశాడు.

'నో' తనకి సాధ్యం కాదు. అంత ఎత్తులో ఉన్న గోడను తాను ఎగిరి అందుకోలేడు. ఏదయినా ఎత్తువుంటే తప్ప.

అతను నేలమీద పరికించాడు. కనుచూపులో అతనికి కావాల్సింది దొరకలేదు. కొద్దిగా ముందుకెళ్ళాడు. కళ్ళు మెరిశాయి. ఓ పెద్దరాయి కనిపించింది.

ఆ రాయిని తీసుకున్నాడు. ఆ కొండరాయిని మోసుకుంటూ మళ్ళీ ప్రహరీ వద్దకు వచ్చాడు. దాని మీదకి ఎక్కాడు. కేవలం నాలుగడుగులు ఎగిరితే చాలు. పళ్ళు బిగించి శరీరంలోని శక్తిని కాళ్ళలోకి తెచ్చుకున్నాడు. తారాజువ్వలా లేచాడు.

ప్రహరీ పై భాగాన్ని అందుకున్నాడు. అయితే ప్రహరీ మొనని కాదు, గోడమీద తాపడం చేసిన గాజు పెంకులని, ఎగిరి అందుకునే ప్రయత్నంలో

చేతికి ఏ ఆధారం దొరికిందో చూడలేదు. గాజు పెంకు మీద చెయ్యి వేశాడు. కస్సున దిగింది చేతిలో నరాలను చీలుస్తూ దిగింది.

'ఆవ్'... అని బలవంతాన బాధని పళ్ళమధ్య బిగపెట్టాడు. గాజు పెంకు దిగిన చేతిని మాత్రం కదిలించలేదు... రెండో చేతిని నెమ్మదిగా ముందుకు జరిపి, పట్టుకోసం ప్రయత్నించాడు... అన్ని గాజుపెంకులే... చేతిని కదిలిస్తున్నప్పుడు గీరుకుపోతున్నాయి.

కింద నేల మీద కొండరాయి కదులుతోంది. ఏ క్షణంలోనైనా బ్యాలెన్స్ తప్పొచ్చు. అదే జరిగితే తన చేతిని చీల్చేస్తుంది గాజుపెంకు. ఇక ఆలోచించదలుచుకోలేదు. దొరికిన గాజుపెంకులను గుప్పిటతో పట్టుకుని పైకి ప్రాకాడు. రెండో చేతిని కూడా రుచి చూశాయి గాజుపెంకులు. రెండు చేతులూ రక్తమయం.

అతను పూర్తిగా ప్రహరీ మీదకి వచ్చేశాడు. అయితే కాలు పెట్టడానికి స్థలం కనపడలేదు. దగ్గరి దగ్గరిగా తాపడం చేసి ఉన్నాయి గాజు పెంకులు.

అతను ఓ నిర్ణయానికి వచ్చినట్లు, తల పంకించి కళ్ళు మూసుకున్నాడు. ఓ కాలుని ఆ గాజు పెంకుల మీదవేసి, రెండు చేతులు అదిమి పెట్టి, జంప్ చేశాడు. అవతలవైపుకి.

నరాలు చీలిపోయాయో, చేతి వేళ్ళు తెగిపోయాయో చూసుకోలేదు. అటుపక్క పడుతూనే ముందుకు చూశాడు. విశాలమైన గార్డెన్‌లోని మొక్కలు తనని ఆహ్వానిస్తున్నట్లు కదులుతున్నాయి. పూలమీది మంచు బిందువులు పాదరసంలా పూలరేకులమీద జారుతున్నాయి.

అయితే, అతను ఆ భావుకత్వాన్ని అనుభవించే స్థితిలో లేడు. శరీరాన్ని మెలిపెడుతున్న బాధని కూడా పట్టించుకోవడం లేదు. అతను చూస్తున్నది ఒకవైపే, రెండు కళ్లు తీక్షణంగా చూస్తున్నాయి. కేవలం రెండు గజాల దూరంలో కుక్కలు...ఒకటి కాదు, రెండు కాదు.

ఆరు....

ఆరు డాగ్స్.....అతన్నే చూస్తున్నాయి. వాటి ముక్కుల్లోంచి గుసవస్తోంది. తీక్షణమైన కళ్ళతో, వాడి అయిన పళ్ళతో కసిగా చూస్తున్నాయి.

అతను పాములా ముడుచుకు పోయాడు. ఒక్కొక్క డాగ్ వంద కేజీలకు తక్కువ ఉండదు. 'అవి అల్సేషియన్ కుక్కలని' ఉత్తర ఫ్రాన్స్‌కి చెందినవి అని 'అనూ' చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి.

అతి చురుకైన తోడేళ్ళలా ఉన్న ఆ డాగ్స్ ముందుకు కదిలాయి వాసనచూస్తూ.

అతను తనని చూసుకున్నాడు, చేతులకి,కాళ్ళకి రక్తం...డాగ్స్ మరీ ముందుకొచ్చాయి. అతనికేం చెయ్యాలో అర్థం కాలేదు. పరిగెత్తడానికి అవకాశం లేదు. అలా చేస్తే అవి అరవొచ్చు కూడా, గార్డ్స్‌కి అనుమాన మొచ్చిందంటే, తన శరీరం బుల్లెట్స్‌తో జల్లెడ కాక తప్పదు. అతనలా ఆలోచిస్తూ ఉండగానే రెండు డాగ్స్ పైకెగిరాయి. తమ పళ్ళతో అతని శరీరాన్ని చీల్చాలని ఉవ్విళ్ళూరుతూ పంజాల్లా నోళ్ళని తెరిచి ముందుకు దూకాయి.

అతను ప్రమాదాన్ని ఊహించాడు. స్ప్రింగ్‌లా కదిలాడు. తనపైకి దూకుతున్న డాగ్స్‌ని గాలిలోనే వాటి గొంతులని రెండు చేతులతో రెంటిని పట్టుకుని గిర గిర త్రిప్పి– అదే విసురుతో వాటిని వెనక్కితోశాడు.

ఆ డాగ్స్ నేలమీద పడ్డాయి. మిగతా డాగ్స్ కూడా ఆ ప్రతిఘటనకి ఒకింత స్టన్ అయ్యాయి. అవి తేరుకునేలోగా పరుగు లంకించుకున్నాడు.

కింద పడుతూనే డాగ్స్ చెవులు పగిలేలా అరవటం ప్రారంభించాయి. వాటితోపాటు మిగతావి కూడా....మొత్తం ఆవరణంతా అరుపులతో దద్ధరిల్లిపోయింది. అతను భవనం దిశగా పరుగెడుతున్నాడు. ఆ అరుపులకి భవనంలో లైట్లు వెలిగాయి. గేటు ముందు గార్డ్స్ తత్తరపడుతూ లేచారు. ఆయుధాలు సర్దుకున్నారు.

అతను పరుగెడుతున్నాడే గాని అర్థమవుతోంది. తాను పూర్తిగా ఇరుక్కుపోయాడని....వెనుక కుక్కలు....ముందు భవనంలో లైట్లు

వెలుగుతున్నాయి. అంటే ఎవరో ఒకరు బయటకు రాకమానరు. ఈలోగా గేటు దగ్గరున్న గార్డ్స్...

అతను పరుగెడుతూనే వేసుకున్న జర్కిన్ ఊడదీసి వెనక్కి విసిరేశాడు. పరిగెడుతున్న డాగ్స్ ముందు పడింది జర్కిన్. అవి ఆగి దాన్ని వాసన చూసి శత్రువు తమని ఆపడానికి వేసిన ఎత్తు అని గ్రహించి, మళ్ళీ వెంటపడ్డాయి. ఈలోగా అతను భవనంలోకి వెళ్ళాడు.

లోపలికి అడుగుపెడుతూనే ఎదురొచ్చాడో గార్డ్....పరిగెడుతున్న యువకుడిని చూస్తూనే చేతిలోని గన్ని గురిపెట్టాడు. ట్రిగ్గర్మీద వేలు పెట్టాడు.

ఆ గార్డ్కి అంతకన్నా మరో ఛాన్స్ ఇవ్వలేదు. ఒక్క ఎగురు ఎగిరి సరిగ్గా గుండెలమీద తన్నాడు. గార్డ్ చేతిలోని గన్ ఎగిరిపడింది. దానితోపాటు గార్డ్ కూడా పొలికేక పెడుతూ పడ్డాడు.

పడిన గార్డ్ కాలర్ పట్టుకుని పైకి లేపి, పిడికిలి బిగించి మొహం మీద గుద్దాడు. ఆకాశంలో నక్షత్రాలు కళ్ళముందుకు వచ్చినట్లు అన్పించింది. అలాగే కిందికి జారిపోయాడు నిశ్శబ్దంగా.

అతను క్షణమాలస్యం చెయ్యలేదు. కుక్కలూ, గార్డ్స్ దగ్గరవుతున్నారు. అతను చక చకా లోనికెళ్ళాడు. వెళ్తూనే కనపడింది పవర్రూమ్. అతను చప్పున అందులోకి వెళ్ళి తలుపులేసుకున్నాడు.

ఆ వెను వెంటనే, అక్కడికొచ్చాడో నలభై ఏళ్ళ వ్యక్తి నైట్ డ్రస్లో ఉన్నాడు. వస్తూనే పరిగెత్తుకు వచ్చిన గార్డ్సని చూసి “ఏమైంది?” అడిగాడు కరుకుగా. ఎవరో బిల్డింగ్లో ప్రవేశించారు సర్. మేం వెంటబడితే, లోనికొచ్చాడు”.

“షటప్, ఎవడో బచ్చాగాడు లోనికొస్తుంటే, మీరేం చేస్తున్నారు నిద్రపోతున్నారా? వెధవల్లారా?”

“అది కాదు సార్.....”

"కాల్చి పారేయండి మొత్తం అంతా జల్లెడ చెయ్యండి. వాడు బైటకి పోకూడదు. కేవలం శవమే పోవాలి".

"యస్ సార్...సెల్యూట్ చేశారంతా.

డాగ్స్‌కి, జర్కిన్ వాసన చూపించి, "మూవ్....మూవ్...."అని చెప్పారు. డాగ్స్ జర్కిన్ వాసన చూసి పవర్ రూమ్‌వైపు తిరిగాయి.

లోపలున్న అతనికి అన్నీ వినపడుతూనే ఉన్నాయి. ఊపిరి బిగ పట్టి నిల్చున్నాడు.

"చూడండి, పవర్ రూమ్‌లోనే ఉండి ఉంటాడు" అరుస్తున్నారెవరో....

అతనికి పై ప్రాణాలు పైనే పోయాయి. తాను దొరికిపోవడం తథ్యం.... అలా దొరికిపోతే? అతను అప్రయత్నంగా గుండెపట్టుకున్నాడు.

"తలుపులు బద్దలు కొట్టండి....లోపలున్నాడు వాడు. కాళ్ళ గుర్తులు లోపలికే వున్నాయి"

అప్పుడు చూసుకున్నాడు తన కాళ్ళవైపు...ఎర్రగా రక్తంతో నిండి ఉన్నాయి. కుక్కలక్కర్లేదు తానిక్కడ ఉన్నట్లు తెలియచేయడానికి...తాను పరుగెడుతున్నప్పుడు పడిన గుర్తులు చాలు.

అతను ఒకింత అసహాయంగా వెనక్కి జరిగాడు. తలకి కొట్టుకుంది మెయిన్ స్విచ్‌బోర్డ్. అతను అటువైపు చూశాడు. ఆలోచన తళుక్కుమంది. బైటనుంచి తలుపులు బద్దలు కొడుతున్నారు. ఏ క్షణాన్నయినా విరిగిపోయేలా ఉన్నాయి తలుపులు.

అతను మెయిన్ స్విచ్ మీద చెయ్యేశాడు. ఆఫ్, అన్న అక్షరాల వైపు హ్యాండిల్‌ని బిగించి పట్టుకున్నాడు.

క్షణ క్షణానికి తలుపులు పగులగొడ్తున్న శబ్దం ఎక్కువవుతోంది. అతను బలంగా హ్యాండిల్‌ని లాగాడు.

టప్....మొత్తం భవనానికి సరఫరా అవుతున్న కరెంట్ 'ఆఫ్' అయింది. గాఢాంధకారమైన చీకటి ఆవరించింది.

అదే సమయంలో తలుపులు లోపలికి విరుచుకుపడిపోయాయి.

“ఇడియట్స్, పవర్ రూములో ఉన్నవాడు, కరెంట్ ఆఫ్ చేస్తాడని ఊహించలేని వెధవలు...వట్టి మొద్దులు” విరుచుకుపడుతున్నాడు గార్డ్స్ మీద.

ఈలోగా ఫట్ ఫట్‌మని చప్పుళ్ళు, ఎవరు ఎవర్ని కొడుతున్నారో అర్థం కావటంలేదు...

“చచ్చు సన్నాసుల్లారా? ముందు జనరేటర్ ఆన్ చెయ్యండి. చీకట్లో వాడు మిమ్మల్ని చావబాదుతున్నాడు”

ఆ మాట వినడం ఆలస్యం గార్డ్సుని పిడిగుద్దులు గుద్దుతున్న యువకుడు ఆ కార్యక్రమం ఆపి ముందుకురికాడు.

“అదిగో పారిపోతున్నాడు, కాల్చండి శబ్దాన్ని బట్టి” ఆజ్ఞాపించాడు.

గార్డ్స్ చీకటిలో పరిగెడుతున్న శబ్దం వైపు కాల్చారు.

ధన్....ధన్.....ధన్...నిప్పుకణికలు దూసుకెళ్ళాయి.

వెనుక తుపాకి మోతలు మొదలు కాకముందే అతను మెట్లమీదుగా రెండో అంతస్తులోకి చేరుకున్నాడు. ఈ అంతస్తులోనే ఆరోగది అది వెతికే ముందు తన కాళ్ళ రక్తపు మరకలు అచ్చులు పడకుండా జాగ్రత్త తీసుకోవాలి. లేదంటే అవే తనని పట్టివ్వగలవు.

షర్ట్ విప్పి, సగ్రున మధ్యకి చీల్చి, చకచకా రెండు కాళ్ళకి చుట్టుకున్నాడు. ఆ చీకటిలోనే తడుముకుంటూ నడిచాడు. చేతికి తలుపులు తగిలాయి. వాటినీ తోసి లోనికెళ్ళాడు. ఆ గదే ఈ గదయితే ఎంతబావుండు.

ఏమీ కనపడటం లేదు. మరింత ముందుకెళ్ళాడు. మంచం తగిలింది. ఆలోచించకుండా కింద దూరాడు.

అదే సమయానికి జనరేటర్ ఆన్ అయింది. లైట్లు వెలిగాయి. పైన ఆగిపోయిన ఫ్యాన్ తిరగడం ప్రారంభించింది. అతనికి తెలుస్తూనేవుంది. మంచమ్మీదెవరో కదులుతున్నట్లు అతను వూపిరి బిగపెట్టాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Anu+Nanu+Preminchananu](http://kinige.com/book/Anu+Nanu+Preminchananu)**

* * *